# పరీక్షలు వ్రాయు విద్యార్ధుల కొరకు ప్రత్యేక ప్రార్ధన

కూర్పు: డా॥ పాల్ దినకరన్

(పరీక్షలు వ్రాయు విద్యార్ధుల కొరకు డా॥ పాల్ దినకరన్‌గారు ఈ ప్రత్యేక ప్రార్ధనను సిద్ధపరిచారు. పరీక్షలు వ్రాయు విద్యార్ధులు స్పష్టమైన అవగాహనతో వివరముగా తమ పరీక్షలు వ్రాసిమంచి మార్కులు పొందుట కొరకు ఆయన ఈ ప్రార్ధనను సిద్ధపరిచారు.
మీరు పరీక్షలకు వెళ్ళుటకు ముందుగా ప్రతిరోజు ఈ ప్రార్ధన చేయండి.
ప్రభువు తప్పక మీకు సహాయం చేస్తాడు. మీ పరీక్షల్లో మీకు విజయం దయచేస్తాడు.)

యేసు ప్రభువా, నీవు ఈ లోకంలో జీవించినపుడు నీయొద్దకు వచ్చిన పిల్లలను నీవెంతో ప్రేమించి వారిని ముద్దాడి ఆశీర్వదించావు. జ్ఞానములేని వారికి అపారమైన జ్ఞానమును అనుగ్రహించావు. దేవా! ఇప్పుడు నేను నీ సన్నిధికి వచ్చుచున్నాను. దయతో నాకు అనుగ్రహము చూపుము. నీ ప్రసన్నత లేకుండా, నీ జ్ఞానం పొందకుండా ఈ పరీక్షల్లో నేను విజయం పొందలేను. నా చదువులను నేను పూర్తి చేయలేను. దేవా! తెలివి, జ్ఞానమును నాకు దయచేయుము. దయతో దిగిరమ్ము. నీ ప్రసన్నతతో నన్ను నింపుము. దేవా అన్ని పాఠములు చక్కగా చదువుటకు, ఈ పాఠములను నేర్చుకొని వాటిని పరీక్షలలో వ్రాయుటకు నాపై ఆధారపడకుండా నీపై ఆధారపడుటకు నాకు సహాయము చేయుము.

ఆలోచనకర్తగా వుండి నాకు వివేచన దయచేయుము. బుద్ది జ్ఞానములు నీలో గుప్తమైయున్నాయి. నా పాఠములన్నియు చదివి పూర్తి చేయుట కొరకు, వాటిని నేను జ్ఞాపకముంచుకొనుట కొరకు, సరియైన సమయములో గుర్తు చేసుకొనుటకు నాకు సహాయము చేయుము.

యేసు ప్రభువా, బలాఢ్యులకు, బలహీనులకు సహాయము చేయుట నీకెంతో తేలికైన కార్యము. నా పరీక్షలలో నాకు సహాయము చేయుట నీకెంతో సుళువైన కార్యమే. నా శాయశక్తుల కష్టపడి చదివాను. నా పరీక్షలు పూర్తగు వరకు నన్ను జాగ్రత్తగా కాపాడుము. ఏ వ్యాధి, బలహీనత నన్ను చుట్టుముట్టకుండా కాచి కాపాడుము. ముఖ్యముగా పరీక్షల సమయములో నాకు సహాయం చేయుము. నాకు తోడుగా వుండుము. శారీరిక బలహీనతలు సమీపించకుండా నన్ను కాపాడుము. నేను చదివిన పాఠములు నేను గుర్తు చేసుకొనుటకు నాకు సహాయము చేయుము. నేను వ్రాయు జవాబులు వివరముగా నిర్ణీత సమయములోపు వ్రాయుటకు నాకు సహాయము చేయుము. దేవా! నా

పరీక్ష పేపరును దిద్దే అధికారుల దృష్టిలో నాకు దయ కలుగునట్లు చేయుము. పరీక్షలలో అత్యుత్తమ మార్కులను నాకు అనుగ్రహించుము. దేవా! నాకు గొప్ప విజయమును దయచేసి నన్ను ఘనపరచుము. నా కార్యములను నీవు సఫలపరచుదువని, నాకు గొప్ప విజయమును దయచేయుదువని నా హృదయపూర్వకముగా నీకు వందనములు తెలుపుకొనుచున్నాను. యేసు క్రీస్తు నామములో ప్రార్థిస్తున్నాను. ఆమేన్!

ఈ ప్రార్థనకు ఆధారపూరితమైన వాక్య భాగములు:

( మార్కు- 10:16,21; హెబ్రీ-4:13; యాకోబు-1:3; సామెతలు 1:7,9,10; 1 రాజులు-3:12; 2 తిమోతి-1:7; సామెతలు-3:5; కీర్తన-32:8; కొలస్స-2:3; 2 దినవృత్తా-14:11; మత్తయి-28:20; యెహోషువ-1:5; కీర్తన-138:8; ఎఫెసీ-3:20; యోహాను-14:14; సామెతలు-21:31; యిర్మియా-29:11)


మా ప్రార్థనల యోధులచే ప్రార్థనలు పొందుకొనుటకొరకు

(040) 2782 4444

(044) 44 600 600/ 25 600 600

ఫోన్ ద్వారా సంప్రదించగలరు.

మా చిరునామా:

ప్రార్థనా గోపురము, చెన్నై - 600 600

Our Website . www. jesuscalls.org



యేసుపిలుచుచున్నాడు సేవలో భాగస్థులగుట కొరకు

SMS Type'' YPP " to 09094099977